# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 89 | మంగళవారం 02, డిసెంబర్ 2025 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com




## డ్రామాలు ఆపాలి

ఓటమి నిరాశ నుంచి బయటపడాలి

సభలో గందరగోళం సృష్టించొద్దు

కావాలంటే వాళ్లకు నేను టిప్స్ ఇస్తా

సానుకూలంలో చర్చలు జరిపేందుకు సిద్ధం

పార్లమెంటు ఆవరణలో ప్రధాని వ్యాఖ్యలు

02

## ప్రశ్నించడం తప్పా?

ఎన్నికల్లో అవకతవకలపై మాట్లాడొద్దా?

సర్ ప్రక్రియపై చర్చించాలంటూ తప్పేంటి?

ప్రధాని మోడీ డ్రామాలు అనడం సరికాదు

ప్రధాని కామెంట్లకు ప్రియాంకా గాంధీ కౌంటర్



02



## వివాహబంధంలోకి సమంత

రాజ్ నిడిమోరుతో

కొత్త దాంపత్య జీవితం

భూత శుద్ధి పద్ధతిలో వివాహం

హైదరాబాద్, ప్రజాస్వరం

అగ్రకథానాయిక సమంత వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. సోమవారం తెల్లవారుజామున కోయంబత్తూరులోని ఈశా యోగా సెంటర్‌లోని లింగ భైరవి దేవాలయంలో సమంత రాజ్ నిడిమోరు వివాహం జరిగినది. వివాహ వేడుకలో సమంత ఎర్రచీరలో అందంగా కనిపించగా, రాజ్ క్రీమ్‌గోల్డ్ కలర్ కుర్తాతో అతిరెచ్చిపోయారు. ఈ క్షణాల ఫొటోలను సమంత తన సోషల్ మీడియా అకౌంట్‌లో పంచుకున్నారు. ఈసమయంలో ..మిగతా 2లో



## ఉమ్మడి ఏపీలో మోసమే.. తెలంగాణ వచ్చాక అంతే

పాలమూరుపై దశాబ్దాల నిర్లక్ష్యం

దశాబ్దాల కరువు, వలసలకు

పాలమూరు ప్రతిరూపం

ఈ ప్రాంతం నుంచి వెళ్లిన నేను

ముఖ్యమంత్రి కావడం గర్వకారణం

నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల

పథకాన్ని పూర్తిచేసి తీరుతాం

అభివృద్ధి చేసేవాళ్లను పంచాయతీ

ఎన్నికల్లో గెలిపించండి

ప్రజాపాలన విజయోత్సవ

సభలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ప్రజాస్వరం

పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారనే ఆరోపణలను సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి మక్తల్ సభలో పునరుద్ఘాటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలోనూ, ప్రత్యేక తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని ఆయన వ్యాఖ్యానించారు. దీనికి ప్రతిస్పందనగా గత ఎన్నికల్లో పాలమూరు ప్రజలు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించడం ద్వారా తమ అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 'ప్రజా ప్రభుత్వం' ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న క్రమంలో మక్తల్‌లో విజయోత్సవ సభ నిర్వహించడం ప్రత్యేక ప్రాముఖ్యత సంతరించుకుంది. దశాబ్దాలుగా కరువు, వలసల ప్రతిరూపంగా నిలిచిన పాలమూరుకు తాను సీఎం కావడం ప్రాంతీయ భావోద్వేగానికి ప్రతీకగా నిలుస్తుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమంత్రి కూడా ఇక్కడి ఎంపీగా పనిచేసినా ఈ ప్రాంతానికి పెద్దగా చేయలేదని, పలు ప్రాజెక్టులు అనవసరంగా నిలిచిపోయాయని ఆయన విమర్శించారు. ముఖ్యంగా నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం పదేళ్లపాటు ఆగిపోవడం వల్ల రైతులు తీవ్ర నష్టానికి ..మిగతా 2లో

## హిల్ట్ పాలసీపేరుతో కుంభకోణం

వేల కోట్లు దోచుకొనేందుకు ప్రణాళిక

9 వేల ఎకరాలు రియల్ వ్యాపారులకు అప్పగింత

గవర్నర్‌కు బీజేపీ నేతల ఫిర్యాదు

హైదరాబాద్, ప్రజాస్వరం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీ ద్వారా రూ. వేల కోట్ల రూపాయలకు పడిపోయే భారీ కుంభకోణం జరుగుతోందని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేతలు రంగంలోకి దిగారు. ఈ మేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు బండి రామచందర్ రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిషన్ రజ్జాక్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని సుమారు 9 వేల ఎకరాల పారిశ్రామిక భూములను బహుళ వినియోగ జోన్లుగా (మల్టీ యూజ్ జోన్స్) మార్చి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పగించేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "పాత ధరలకు కొనుగోలు చేసిన భూములను ఇప్పుడు ప్రస్తుత మార్కెట్ ధరలకు విక్రయించి వేల కోట్ల రూపాయల లాభం పొందే దుర్మార్గమే హిల్ట్ పాలసీ. ఇటీవల కోకాపేటలో ఎకరం భూమి రూ.100 కోట్లకు పైగా పలికిన విషయం ప్రత్యక్ష ఉదాహరణ" అని రామచందర్ రావు ఆరోపించారు. గవర్నర్‌ను కలిసిన బృందంలో ..మిగతా 3లో



## ఢిల్లీ పేలుడు కేసులో దర్యాప్తు ముమ్మరం

నిందితురాలు

డాక్టర్ షాహీన్

ఇంట్లో సోదాలు


కీలక పత్రాలు,

ఎలక్ట్రానిక్ డాటా

స్వాధీనం

మొత్తం ఎనిమిది

ప్రాంతాల్లో తనిఖీలు



హైదరాబాద్, ప్రజాస్వరం

ఢిల్లీ పేలుడు కేసులో దర్యాప్తు వేగం పెంచిన జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దేశంలోని పలు రాష్ట్రాల్లో సోదాలు నిర్వహిస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఉగ్ర కుట్రలో భాగస్వామ్యంగా మారిన వ్యక్తుల నెట్‌వర్క్‌ను ఛేదించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉగ్ర కుట్రలో కీలక పాత్ర పోషించినట్లు భావిస్తున్న డాక్టర్ షాహిన్‌కు సంబంధించిన ప్రదేశాల్లో ఎన్ఐఏ ఇప్పటికే రెండో రోజు సోదాలు కొనసాగిస్తోంది. లక్నోలోని ఆమె నివాసంపై ప్రత్యేక దళాలు ..మిగతా 2లో

## హామీలన్నీ నెరవేరుస్తున్నాం

ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తున్నాం

ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా

తల్లికివందనం పథకం ఇస్తున్నాం

పోలవరం పూర్తిచేసి తీరుతాం

సూపర్ సిక్స్ విజయవంతంగా

అమలు చేస్తున్నాం

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

హైదరాబాద్, ప్రజాస్వరం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం ఏలూరు జిల్లాలో గోపీనాథపట్నం మరియు నల్లమాడు లో పర్యటన చేసి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నట్లు తెలిపారు. గోపీనాథపట్నంలో నిర్వహించిన ఎన్‌టీఆర్ ..మిగతా 3లో





## హిల్ట్ పాలసీపై తప్పుడు ప్రచారం

ప్రభుత్వ భూములు ప్రైవేటు

వ్యక్తులు తీసుకోలేరు

బీఆర్ఎస్ ప్రభుత్వమే ప్రైవేటు

వ్యక్తులకు భూమి కట్టబెట్టింది

ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

తీవ్ర విమర్శలు

03




# డ్రామాలు ఆపాలి

- ఓటమి నిరాశ నుంచి బయటపడాలి
- సభలో గందరగోళం సృష్టించొద్దు
- కావాలంటే వాళ్లకు నేను టిప్స్ ఇస్తా
- పదేండ్లుగా ప్రజలు ఓడిస్తున్నా బుద్ధి మారడం లేదు
- సానుకూలంలో చర్చలు జరిపేందుకు సిద్ధం
- పార్లమెంటు ఆవరణలో ప్రధాని మోడీ వ్యాఖ్యలు

**హైదరాబాద్, ప్రజాస్వరం**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ఉదయం పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ విపక్షాలపై వరుసగా చురకలంటించారు. ఎన్నికల్లో వచ్చిన ఓటమి నిరాశను ఇంకా అధిగమించలేని విపక్షాలు సభలో డ్రామాలు, నినాదాలు మానేసి దేశాభివృద్ధికి సహకరించాలని ఆయన స్పష్టంగా హితవు పలికారు. "విపక్షాలు ఎన్నికల్లో వచ్చిన పరాజయాన్ని ఇంకా జీర్ణించుకోలేకపోతున్నాయి. ఓటమిని అంగీకరించే మనస్తత్వం వారికి లేదు. గత పదేళ్లుగా వీళ్లు ఆడుతున్న ఆట ఇక దేశ ప్రజలకు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. వ్యూహం మార్చుకోవాలి. అవసరమైతే నేనే కొన్ని టిప్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను" అని ప్రధాని మోదీ ధీమాగా చెప్పారు. సభలో డ్రామాలు, అరుపులునినాదాలు మానేయాలని, కొత్తగా ఎన్నికైన ఎంపీలకు స్ఫూర్తినిచ్చేలా ప్రవర్తన ఉండాలని ఆయన హెచ్చరించారు. "చట్టసభలు డ్రామాకి వేదిక కాదు. ప్రజాస్వామ్యంలో అందరి అభిప్రాయాలూ వినాలి కానీ, సభా కార్యకలాపాలను అడ్డుకునేలా కాదు. అన్ని అంశాలపై సానుకూల వాతావరణంలో చర్చలు జరగాలి. దేశ ప్రగతి కోసం మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలి" అని ప్రధాని విజ్ఞప్తి చేశారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ శీతాకాల సమావేశాలు కూడా దేశాన్ని అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ సంస్కరణలు అమలైన తర్వాత ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని, ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని మోదీ ప్రస్తావించారు. ఈ సమావేశాలు డిసెంబర్ 20 వరకు సాగనున్నాయి. అదానీహిండెన్‌బర్గ్ వివాదం, మణిపూర్ హింస, ధరల పెరుగుదల, నిరుద్యోగం, వచ్చే బడ్జెట్‌లో కీలక బిల్లులు తదితర అంశాలపై విపక్షాలు దూకుడుగా ఉండే అవకాశం ఉంది. గత మాన్సూన్ సెషన్‌లో ఎక్కువ రోజులు అడ్డంకులతోనే సాగిన నేపథ్యంలో ఈ సెషన్ కూడా గందరగోళంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయినప్పటికీ ప్రధాని మోదీ సానుకూల సందేశంతోనే తన మాటలను ముగించారు.

# ప్రశ్నించడం తప్పా?

- ఎన్నికల్లో అవకతవకలపై మాట్లాడొద్దా?
- సర్ ప్రక్రియపై చర్చించాలంటూ తప్పేంటి?
- ప్రధాని మోడీ డ్రామాలు అనడం సరికాదు
- ప్రధాని కామెంట్లకు ప్రియాంకా గాంధీ కౌంటర్

**హైదరాబాద్, ప్రజాస్వరం**

ప్రతిపక్షాలపై ప్రధాని మోడీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. వారికి కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకా గాంధీ కౌంటర్ ఇచ్చారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ విపక్షాలపై వేసిన వ్యంగ్యాస్త్రాలు రాజకీయ వాతావరణాన్ని మరింత వేడిమి చేశాయ్. "చట్టసభల్లో డ్రామాలు వద్దు... విపక్షాలు ఓటమి నిరాశను అధిగమించాలి... టిప్స్ కావాలంటే నేనే ఇస్తాను" అంటూ మోదీ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌ను తీవ్రంగా క్షుబితం చేశాయి. సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడిన ప్రధాని మోదీ, విపక్షాలు గత పదేళ్లుగా "ఆడుతున్న ఆట" ఇక ప్రజలకు ఇష్టం లేదని, వ్యూహం మార్చుకోవాలని, అవసరమైతే తానే టిప్స్ ఇవ్వడానికి సిద్ధమని ఎద్దేవా చేశారు. నినాదాలు, అడ్డంకులు సృష్టించడం మానేసి సానుకూల చర్చలకు విపక్షాలు సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు.

**ప్రియాంకా గాంధీ సూటి ప్రశ్నలు**

కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, వైనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా ఈ వ్యాఖ్యలకు స్పందించారు. "ఎన్నికల్లో అవకతవకలు, ఎస్ఐఆర్ (సీఐఆర్?), అదానీ వివాదం, ఢిల్లీ కాలుష్యం - ఇవన్నీ తీవ్రమైన ప్రజా సమస్యలు. వీటిపై చర్చ జరపడం డ్రామా ఎలా అవుతుంది? పార్లమెంట్ ప్రజా సమస్యలు చర్చించకపోతే దేనికి? ప్రజాస్వామ్యబద్ధమైన చర్చలకు అనుమతి ఇవ్వకపోవడమే నిజమైన డ్రామా" అని ప్రియాంకా మండిపడ్డారు.

**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ప్రధానిని నేరుగా టార్గెట్ చేశారు.**

"పార్లమెంట్ వేదికగా ప్రజా సమస్యలపై చర్చించాల్సి ఉన్న ప్రధాని... మరోసారి నాటకీయ ప్రసంగం చేశారు. కాంగ్రెస్ ఎల్లవేళలా రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉంటుంది" అని ఖర్గే విమర్శించారు. అదానీహిండెన్‌బర్గ్ ఆరోపణలు, మణిపూర్ హింస, ఢిల్లీ కాలుష్యం, ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఎన్నికల సంస్కరణలు వంటి అంశాలపై విపక్షాలు దూకుడుగా ఉండాలని నిర్ణయించిన నేపథ్యంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు రాజకీయ ఆందోళనను మరింత పెంచాయి. డిసెంబర్ 20 వరకు సాగే ఈ శీతాకాల సమావేశాలు గత మాన్సూన్ సెషన్‌లా గందరగోళంగా మారే అవకాశం కనిపిస్తోంది.



# ఉమ్మడి ఏపీలో మోసమే.. తెలంగాణ వచ్చాక అంతే

మొదటిపేజీ తరువాయి

గురయ్యారని గుర్తు చేశారు.

**అభివృద్ధిని అడ్డుకునే వారిని గెలిపించొద్దు**

కేసీఆర్ ప్రభుత్వ కాలంలో రూ.8 లక్షల కోట్ల అప్పులు పెరిగాయని, ఆర్థిక ఇబ్బందుల మధ్య సంక్షేమ పనులు నిర్మోహమాటంగా కొనసాగిస్తున్నామని సీఎం అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే నాయకులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించకూడదని ప్రజలను కోరుతూ, గ్రామ స్థాయి అభివృద్ధికి ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న నాయకత్వం అవసరమని సందేశం ఇచ్చారు.

**వేగంగా ముందుకు పరిహారం, ప్రాజెక్టుల పురోగతిపై హామీ**

నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌పై కేసులు వేసి ప్రాజెక్టు నిలిపివేశారని ప్రస్తావిస్తూ, రైతులు నష్టపోకుండా ఎకరాకు ₹20 లక్షల పరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకొచ్చిందని రేవంత్ తెలిపారు. కృష్ణానది పక్కనే పారుతున్నా పాలమూరు నేలకు నీరు అందకపోవడం గత ప్రభుత్వాల వైఫల్యమని విమర్శించారు.

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

మక్తల్ పర్యటనలో సీఎం పలు కీలక పథకాలకు శంకుస్థాపన చేశారు:

₹200 కోట్లతో సమీకృత గురుకుల పాఠశాల సముదాయం

మక్తల్-నారాయణపేట నాలుగు లైన్ల రహదారి

మక్తల్ క్రీడాసౌధం

అదే విధంగా వనపర్తి జిల్లా ఆత్మకూరులో ₹151.92 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో జూరాల దిగువన హై లెవల్ బ్రిడ్జ్, ఆత్మకూరు మున్సిపాలిటీలో 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణం ముఖ్యమైనవి.





# ఢిల్లీ పేలుడు కేసులో దర్యాప్తు ముమ్మరం

మొదటిపేజీ తరువాయి

దాడులు జరిపి, కుటుంబ సభ్యులను ప్రశ్నించాయి. ఇంటి నుంచి లభించిన పలు ముఖ్యమైన పత్రాలు, ఎలక్ట్రానిక్ డేటాను స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. వాటిని ఫోరెన్సిక్ విశ్లేషణ కోసం పంపనున్నట్లు తెలుస్తోంది.

**జమ్మూ కశ్మీర్‌లో 8 ప్రదేశాల్లో సోదాలు**

ఢిల్లీ పేలుడు కేసుకు సంబంధిత మరిన్ని నిగూఢ క్లూల కోసం జమ్మూ కశ్మీర్‌లో ఖాజిగుండ్, పుల్వామా తదితర ప్రాంతాల్లో ఎనిమిది చోట్ల విస్తృతంగా శోధనలు జరుగుతున్నాయి. ఖాజీగుండ్‌కు చెందిన డాక్టర్ అదీల్, పుల్వామాలోని డాక్టర్ ముజమ్మిల్ షకీల్, రషీద్ నివాసాలను అధికారులు పూర్తిగా తనిఖీ చేస్తున్నారు. స్థానిక పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సహకారంతో కొనసాగుతున్న ఈ దాడుల్లో అనుమానితుల కదలికలు, ఆర్థిక లావాదేవీలు, కమ్యూనికేషన్ల వివరాలు పరిశీలిస్తున్నారు. ఇక ఉగ్రవాద సంబంధిత మనీలాండరింగ్ కేసులో అరెస్టైన అల్‌ఫలా వ్యవస్థాపకుడు జావేద్ సిద్ధిఖీపై ఢిల్లీ కోర్టులో విచారణ పూర్తయ్యింది. ఈడీ అభ్యర్థన మేరకు అతడికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు. ఉగ్ర మాడ్యూల్‌లో ఉన్న వైద్యులతో అతనికి సంబంధాలు ఉన్నట్లు, నకిలీ అక్రిడిటేషన్ ఆధారంగా యూనివర్సిటీ విద్యార్థుల నుంచి భారీ స్థాయిలో రూ. 415 కోట్లు—వసూలు చేసినట్లు దర్యాప్తులో తేలడంతో ఎన్ఐఏ అతడిని అదుపులోకి తీసుకుంది. సిద్ధిఖీ మనీ లాండరింగ్ నెట్‌వర్క్ నుంచి వచ్చిన నిధులు ఉగ్ర మాడ్యూల్స్ కార్యకలాపాలకు ఉపయోగపడ్డాయా అనే కోణంలో దర్యాప్తు మరింత వేగం పుంజుకుంది. దేశవ్యాప్తంగా వ్యక్తుల మధ్య ఉన్న సంబంధాలు, ఆర్థిక లావాదేవీలు విస్తృతంగా ఉండటంతో ఈ సోదాలు ఇంకా కొద్ది రోజులు కొనసాగనున్నాయని అధికారులు సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఎన్ఐఏకు దొరికిన డిజిటల్ ఆధారాలు మరిన్ని అరెస్టులకు దారితీయవచ్చని భావిస్తున్నారు.



# వివాహబంధంలోకి సమంత

మొదటిపేజీ తరువాయి

సమంత, రాజ్ నిడిమోరు "భూత శుద్ధి వివాహం" చేశారు అని ఈశా ఫౌండేషన్ ప్రకటించింది. ప్రకటనలో, ఈ వివాహ విధానం ఏకాంత కుటుంబ, సన్నిహితుల సమక్షంలో నిర్వహించబడిందని, ఇది యోగ సంప్రదాయం ప్రకారం ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక విధానం అని వివరించింది. భౌతికతకు మించిన ఆలోచనలు, భావోద్వేగాలు, లోతైన బంధాన్ని పెంపొందించడానికి రూపొందించబడిన ఈ 'భూత శుద్ధి వివాహం' వధూవరుల శరీరంలోని పంచభూతాలను శుద్ధి చేస్తూ వారి దాంపత్య జీవితంలో సామరస్యం, శ్రేయస్సు, ఆధ్యాత్మికత పెంపొందించేలా దేవి అనుగ్రహాన్ని ప్రసాదిస్తుంది. ఈ వేడుక లింగ భైరవి ఆలయాలు లేదా ఎంపిక చేసిన ప్రత్యేక ప్రదేశాల్లో నిర్వహించబడతుంది. గత కొంతకాలంగా సమంతరాజ్ నిడిమోరు మధ్య రొమాంటిక్ సంబంధాలు ఉందని వార్తలు వస్తున్నాయి. 'ది ఫ్యామిలీమ్యాన్ సీజన్ 2' మరియు 'సిటాడెల్: హనీ బన్నీ' వంటి ప్రాజెక్టుల కోసం కలిసి పని చేస్తున్న సమయంలో వీరి మధ్య స్నేహం ఏర్పడింది. సమంత నిర్మించిన 'శుభం' చిత్రంలో రాజ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా పని చేశారు. ఆ సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్‌లో వీరి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తాజాగా వివాహ ఫోటోలు పంచుకోవడం వల్ల నెటిజన్లలో శుభాకాంక్షల వర్షం కురుస్తోంది.ఇటీవల సమంత తన జీవితంలో వచ్చిన మార్పుల గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆమె పేర్కొన్నారు: "ఫ్యామిలీ, ఫ్రెండ్స్ సమక్షంలో.. గత ఏడాదిన్నరలో నా కెరీర్‌లో సాహసోపేతమైన అడుగులు వేశాను. రిస్క్ తీసుకున్నా, ముందుకు ఎలా వెళ్లాలో నేర్చుకున్నా. ఇప్పుడు చిన్న విజయాలను సెలబ్రేట్ చేస్తున్నా. ప్రతిభావంతులైన, కష్టపడి పనిచేసే వారితో పని చేయడం కోసం కృతజ్ఞురాలిని. ఇది కేవలం ఆరంభమే." ఈ పోస్ట్‌తో పాటు రాజ్ నిడిమోరుతో ఉన్న ఫోటోలు పంచుకోవడం వలన ఈ వివాహం మరింత చర్చనీయాంశమైంది. వీరి వివాహం నేపథ్యంగా రాజ్ నిడిమోరు గురించి నెటిజన్లలో ఆసక్తి మరింత పెరిగింది. ఈ అంశం గూగుల్‌లో టాప్ ట్రెండ్‌గా కొనసాగుతోంది.





# హిల్ట్ పాలసీ పేరుతో కుంభకోణం

మొదటిపేజీ తరువాయి

భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎన్. అంజి రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్వీ సుభాష్ రెడ్డి, మరికొందరు సీనియర్ నేతలు పాల్గొన్నారు.

**ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మహాధర్నా**

హిల్ట్ పాలసీతో పాటు జీహెచ్ఎంసీ పరిధి విస్తరణలోనూ భారీ అవకాశవాద కుట్రలు జరుగుతున్నాయని భాజపా నేతలు ఆరోపించారు. "ప్రభుత్వం ప్రజల ఆస్తులను కొందరు రియల్ ఎస్టేట్ మాఫియాకు దోచిపెట్టేందుకు పథకాలు రచిస్తోంది. ఈ ప్రజావ్యతిరేక విధానాలను అరికట్టేందుకు డిసెంబర్ 7వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద భారీ మహాధర్నా నిర్వహిస్తాం" అని రామచందర్ రావు ప్రకటించారు. ఈ ధర్నాలో రాష్ట్రవ్యాప్తంగా భాజపా కార్యకర్తలు, ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొంటారని నేతలు తెలిపారు.

**హిల్ట్ పాలసీ నేపథ్యం**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లోని పాత పారిశ్రామిక ప్రాంతాలు, ఐటీ కారిడార్ పరిసర ప్రాంతాల్లోని విస్తారమైన ప్రభుత్వ భూములను ఆర్థికంగా వినియోగించుకునేందుకు గాను హిల్ట్ పాలసీని తీసుకొచ్చినట్టు ప్రకటించింది. అయితే ఈ పాలసీ ద్వారా పారిశ్రామిక భూములను రియల్ ఎస్టేట్, వాణిజ్య భవనాల నిర్మాణానికి మార్చే అవకాశం కల్పిస్తుండటంతో పాటు, ధరల పారదర్శకత లేకపోవడంతో భారీ అక్రమాలకు తావిస్తుందని విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఘట్టంతో తెలంగాణలో మరోసారి భూ విధానాలు, రియల్ ఎస్టేట్ లాబీల ప్రభావం రాజకీయంగా రాష్ట్రవ్యాప్త చర్చనీయాంశంగా మారాయి. రానున్న రోజుల్లో భాజపా ఈ అంశంపై రోడ్డెక్కి పోరాడనుంది.



# హిల్ట్ పాలసీపై తప్పుడు ప్రచారం

- **ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తులు తీసుకోలేరు**
- **బీఆర్ఎస్ ప్రభుత్వమే ప్రైవేటు వ్యక్తులకు భూమి కట్టబెట్టింది**
- **ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర విమర్శలు**

హైదరాబాద్, ప్రజాస్వరం

హిల్ట్ పాలసీ విషయంలో విపక్షం అసత్య ప్రచారం చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ పాలసీపై చేస్తున్న ఆరోపణలు వాస్తవానికి దూరంగా ఉన్నాయని చెప్పారు. లీజుకు ఇచ్చిన ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు కన్వర్ట్ చేసుకునే అవకాశం ఎప్పుడూ ఇవ్వలేదని మంత్రి స్పష్టం చేశారు. సొంత భూములున్న రైతులు, వ్యక్తులు తమ భూములను మాత్రమే కన్వర్ట్ చేసుకునే అవకాశం ఉండేలా కన్వర్షన్ ఫీజులు నిర్ణయించామని తెలిపారు. పట్టాలు ఉన్నవారికే ఇది వర్తిస్తుందని చెప్పారు.

**గత సర్కారుపై విమర్శలు**

మాజీ ప్రభుత్వం కాలంలోనే ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే జీవో తీసుకొచ్చారని శ్రీధర్‌బాబు ఆరోపించారు. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) హయాంలో పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ భూములపై యాజమాన్య హక్కులు ఇచ్చే నిర్ణయాలు జరిగాయని, ఇవే అసలు సమస్యలకు కారణమైయ్యాయని వ్యాఖ్యానించారు.

**హిల్ట్ పాలసీ అసలు ఉద్దేశ్యం**

హిల్ట్ పాలసీ ఉద్దేశం ప్రభుత్వ భూములను అమ్మడం లేదా బదిలీ చేయడం కాదని మంత్రి స్పష్టం చేశారు. ''ఖాయిలా పడిన పరిశ్రమల భూములను తిరిగి వినియోగంలోకి తెచ్చి, ఆ ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పునరుద్ధరించడమే మా లక్ష్యం'' అని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములపై హక్కులను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం అన్నది పూర్తిగా అబద్ధ ప్రచారమని ఆయన తేల్చిచెప్పారు.

**ఎస్ఆర్‌వో కంటే ఎక్కువ ఫీజు**

హిల్ట్ పాలసీలో నిర్ణయించిన ఫీజులు కూడా ఎస్ఆర్‌వో రేట్ల కంటే ఎక్కువగా ఉండేలా చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. దీంతో ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని, పారదర్శకత కూడా నిర్ధారించబడుతుందని చెప్పారు.

# హామీలన్నీ నెరవేరుస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గుడ్ల నాగలక్ష్మి అనే మహిళకు పింఛను అందజేశారు. అనంతరం నల్లమాడులో జరిగిన ప్రజావేదికలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి రక్షించి పునఃనిర్మాణం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని తెలిపారు. చంద్రబాబు చెప్పారు, గ్రామసభలు కేవలం సాంప్రదాయ ప్రకారం కాకుండా ప్రభావవంతంగా నిర్వహించబడాలి. అభివృద్ధి పనుల వివరాలు సచివాలయంలో అందుబాటులో ఉండాలని అన్నారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందించే ఏకైక ప్రభుత్వం ఏపీలోనేనని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. "సూపర్ సిక్స్" హామీలు అసాధ్యమని అంటారు, కానీ మేము




వాటిని విజయవంతంగా అమలు చేశాం అని చంద్రబాబు వివరించారు. అతను 18 నెలల్లో పింఛన్ల కోసమే రూ.50,000 కోట్లు ఖర్చు చేసినట్లు, ఐదేళ్లలో మొత్తం రూ.1.65 లక్షల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తామని పేర్కొన్నారు. పింఛన్ల లభ్యతపై సౌకర్యాన్ని పెంచి 2-3 నెలల మొత్తాన్ని ఒకేసారి అందించేలా చేసిందని చెప్పారు. రైతు సంక్షేమం కోసం పంచసూత్రాలు అమలు చేస్తున్నట్లు, చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి, పోలవరం కుడి కాలువ ద్వారా నీళ్లు అందించనున్నట్లు చెప్పారు. రైతు సేవా కేంద్రాల ద్వారా పంటల ఎంపిక, మందుల వినియోగం, నీటి సంరక్షణ వంటి సలహాలను అందిస్తామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తామని, మహిళలను ప్రోత్సహిస్తున్నట్లు, పరిశ్రమలను ప్రతి జిల్లాలో కేవలం కుటుంబానికి కాకుండా రైతుల ఆదాయం పెరుగే విధంగా తీసుకురావాలని తెలిపారు. కొల్లేరు సరస్సు సమస్యకు పరిష్కారం చూపిస్తామని, 2027 గోదావరి పుష్కరాలకంటే ముందే పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అమరావతి రాజధానిలో పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, 2028 నాటికి మొదటి దశ పనులు పూర్తవుతాయని చెప్పారు. రోడ్ల సమస్యలను జనవరి లోపు గుంతలు పూర్చి పరిష్కరిస్తామని, సౌందర్యవంతమైన ప్రపంచ స్థాయి రాజధానిగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.




# హలో కార్మిక... చలో మెదక్ పోస్టర్ ఆవిష్కరణ

- **సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి**
- **సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి పిలుపు..**

గజ్వేల్ డిసెంబర్ 01 ప్రజస్వరం

2025 డిసెంబర్ 7,8,9 తేదీలలో మెదక్ పట్టణంలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభలలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని మహాసభలను జరిగినదాన్ని జయప్రదం చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి పిలుపునిచ్చారు గజ్వేల్ లోని స్థానిక టి వై ఆర్ గార్డెన్ లో జరిగిన రాణే మద్రాస్ లిమిటెడ్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ సిఐటియు దేశవ్యాప్తంగా నిర్మాణం కలిగి 28 రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలలో విస్తరించిందని 1970లో ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు సంఘటిత, అసంఘటిత, ఉద్యోగ,కార్మిక, ప్రజా ప్రయోజనాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై నికరమైన పోరాటాలు నిర్వహిస్తున్నదని అన్నారు 1991లో సరళీకృత ఆర్థిక విధానాలు ప్రారంభమైన నాటినుండి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,ధరల పెరుగుదల,కార్మికుల ఉద్యోగుల అక్రమ తొలగింపులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందన్నారు నేడు అధికారంలో ఉన్న బిజెపి కేంద్ర ప్రభుత్వ పాలకులు అక్రమంగా తెచ్చిన లేబర్ కోడ్ లు కార్మిక వర్గానికి గొడ్డలి పెట్టు లాంటివని ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు నేటి పాలకులు సామ్రాజ్యవాద, బహుళ జాతి సంస్థలు, భారత కార్పొరేట్ల ప్రయోజనాలు కాపాడే ఏకైక లక్ష్యంగా పనిచేయటం వలన దేశంలో చిన్న తరహా పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఈ విధానాల వలన వ్యవసాయ రంగం,గ్రామీణ పేదలు తీవ్రంగా నష్టపోతున్న స్థితిలో కార్మిక కర్షక ఐక్యత కోసం సంఘీభావ పోరాటాలు సామాజిక న్యాయ పోరాటాలు లలో సిఐటియు చురుకైన పాత్ర పోషిస్తున్నదని అన్నారు ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన సవరణ చేయకుండా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ ల ద్వారా కార్మికులను నట్టేట ముంచుతున్నారని కార్మికుల సంక్షేమం కోసం, కనీస వేతనాలు నెలకు 26 వేల రూపాయల అమలు కోసం ఉద్యోగ భద్రత కోసం, నూతన లేబర్ కోడ్ ల రద్దు కోసం ఐక్య పోరాటాలు నిర్వహించుటకై కోసం సిఐటియు రాష్ట్ర మహాసభలలో చర్చించి ప్రణాళిక రూపొందిస్తుందన్నారు ఇలాంటి సందర్భంలో జరుగుతున్న సిఐటియు రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం డిసెంబర్ 7వ తేది రోజున మెదక్ వ్యవసాయ మార్కెట్ నుండి చిల్డ్రన్ పార్క్ వరకు జరిగే కార్మిక మహా ప్రదర్శన బహిరంగ సభలో ప్రతి ఒక్క కార్మికుడు భాగస్వామ్యం కావాలని కోరినారు ఈ సమావేశంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దువ్వల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి నాసగోని వేణుగోపాల్, ముఖ్య ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారి అల్వాల శేఖర్ రెడ్డి, యూనియన్ నాయకులు ఎస్. రంగారెడ్డి,వి.వెంకటరావు, ఎస్.రవికుమార్,జి. మల్లయ్య, కె.రాజగోపాల్,ఎ.విమల,జి.అరుణ,ఎన్. నర్సింలు, కె.గిరిధర్ రావు,బి. బాల్ కుమార్,ఆర్.శ్రీనివాస్, కె.రవికుమార్,పి.రమేష్,బి. కిషోర్,పి. లక్ష్మణ్,యు.రమేష్, పి.చంద్రమౌళి, ఎన్.ఎల్లయ్య, కె.సంతోష్,వి. శశికుమార్ పాల్గొన్నారు





# నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలి

- **పాత కులం సర్టిఫికెట్ ఉన్న ఒకే**
- **జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్**

మెదక్ డిసెంబర్ 01 (ప్రజా స్వరం)

సర్పంచ్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం మెదక్ ఎంపీడీఓ కార్యాలయంలోని నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో పోటీచేసే ఆభ్యర్థులు తప్పనిసరిగా నూతన బ్యాంక్ అకౌంట్ తీయాలనీ, నూతన బ్యాంక్ అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు జరగాలని సూచించారు. నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలనీ సూచించారు.పాత కులం సర్టిఫికెట్ చెల్లుబాటు అవుతుందన్నారు. నామినేషన్ కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని ,ఏదైనా సమస్య ఉంటే హెల్ప్ డెస్క్ లో సంపాదించాలన్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.





# జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలు

మెదక్ డిసెంబర్ 01 (ప్రజా స్వరం)

నేటి నుంచి ఈ నెల 31 వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ - 1861 ఈ నెల 31 వరకు అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. ఈ సమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని తెలిపారు. అలాగే ప్రజల/ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# ఇందిరమ్మ రాజ్యంలో మెదక్ అభివృద్ధి లో దుసుకుపోతుంది

- మెదక్ ను సుందరనందన వనంగా తీర్చిదిద్దే బాధ్యత నాదే
- గత పాలకులు అభివృద్ధి ని పూర్తిగా విస్మరించారు.....
- ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు.....
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే

మెదక్ డిసెంబర్ 01 (ప్రజా స్వరం)

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ఇందిరమ్మ రాజ్యంలో మెదక్ అభివృద్ధి వైపు దూసుకెళ్తుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. సోమవారం మెదక్ పట్టణంలోని 7, 8, 20 వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు ప్రారంభోత్సవాలు ఆయన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ పట్టణాన్ని సుందరనందనవనంగా తీర్చిదిద్దే బాధ్యత తనదేనా న్నారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ సర్కార్ అభివృద్ధి ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఇటీవల పట్టణాభివృద్ధి కోసం రూ టియూఎఫ్ఐడిసి ద్వారా రూ 55కోట్లు వచ్చాయని, వాటిని సైతం త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఏలాంటి రాజీలేదని, నియోజకవర్గ అభివృద్ధియే తన ఆకాంక్ష అని ఎమ్మెల్యే తెలిపారు. రెండేళ్ల తమ ప్రభుత్వ పాలనలో నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తెచ్చి మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావు, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ గౌడ్, మమత, శ్రీధర్ యాదవ్, దొంతి ముత్యం గౌడ్, లింగం కాంగ్రెస్ నాయకులు గంగాధర్, దయాసాగర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.







# అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

- ప్రశాంతంగా వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ జరగాలి..
- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

మెదక్ డిసెంబర్ 01 (ప్రజా స్వరం)

పంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ దాఖలు ప్రక్రియలో భాగంగా భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయడానికి మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు స్వయంగా పర్యటించి పరిశీలిచారు. ఈ సందర్భంగా మెదక్, శంకరంపేట్ - ఆర్, రామాయంపేట్ మండలాల్లోని ఎంపీడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి, అక్కడ అమలులో ఉన్న భద్రతా చర్యలు, పోలీసులు నిర్వహిస్తున్న బందోబస్తు విధులు, పర్యవేక్షణ వ్యవస్థలను సమగ్రంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద రద్దీ తదితర అంశాలను గమనించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ప్రశాంతంగా సాగేందుకు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి అనవసర గుంపులు, గొడవలు, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. ఎన్నికల నామినేషన్ నుండి పోలింగ్ వరకు ప్రతి దశలో శాంతి-భద్రతల పరిరక్షణ అత్యంత ప్రాధాన్యత గల విషయమని, దీనిలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఎస్పీ గారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్బి సీఐ సందీప్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు




# రెండో రోజు 124 నామినేషన్లు దాఖలు

- శాంతి భద్రతలకు విఘాతం కలిగించదు డీఎస్పీ నరేందర్ గౌడ్..

నార్సింగి డిసెంబర్ 01 (ప్రజా స్వరం)

నార్సింగి మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికల నామినేషన్ ప్రక్రియను సోమవారం అదనపు కలెక్టర్ నగేష్, తూప్రాన్ సబ్ డివిజన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ విడి విడిగా పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ సిబ్బందికి నామినేషన్ ప్రక్రియ పై పలు సూచనలు చేశారు. నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, నామినేషన్ వేసిన వారి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. దాఖలైన నామినేషన్ వివరాలను రోజూ నోటీస్ బోర్డు పై ప్రదర్శిస్తూ, రిపోర్టులు సకాలంలో జిల్లా కేంద్రానికి పంపించాలని అన్నారు. సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డిస్కులో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని, ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేయాలని, ఎన్నికల నిర్వహణ పై సందేహాలు ఉంటే పై అధికారులకు సంప్రదించాలని అదనపు కలెక్టర్ నగేష్ సిబ్బందికి సూచించారు. అనంతరం డీఎస్పీ మీడియా తో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరుగుతుందని, సోమవారం మంచి రోజు అని అనుకుంటున్నట్లు తెలిసిందని, ఈ రోజు ఎక్కువ నామినేషన్ లు వస్తాయని భావిస్తున్నామని, నామినేషన్ ప్రక్రియ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. తూప్రాన్ సబ్ డివిజన్ పరిధిలో దాదాపు 66 సమస్యాత్మక గ్రామ పంచాయతీలను గుర్తించామని, శాంతి పరిరక్షణ కోసం వాటి పై ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేశామని, అలాగే మిగతా చోట్ల కూడా ఓటర్లకు, అభ్యర్థులకు మభ్యపెట్టాలని, భయభ్రాంతులకు గురి చేయాలని, లేదా స్థానాలను వేలం వేసేలా ప్రయత్నాలు ఏమైనా జరుగుతున్నాయా అని ప్రత్యేక విభాగాలతో నిఘా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అనైతిక, అసాంఘిక కార్యకలాపాలు చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ నరేందర్ గౌడ్ స్పష్టం చేశారు. డీఎస్పీ పర్యటన సందర్భంగా వారి వెంట రామాయంపేట సీఐ వెంకట రాజు గౌడ్, స్థానిక ఎస్ఐ బీమరి సృజన, తహసిల్దార్ గ్రేస్ బాయ్, ఆర్ఐ శ్రీధర్ స్థానిక అధికారులు ఉన్నారు. రెండవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ రెండవ రోజు సర్పంచ్ స్థానాల కోసం నార్సింగి 4, శేరిపల్లి 4, జప్తి శివునూరు 3, వల్లూరు 2, శంఖాపూర్ 4, నర్సంపల్లి 2, భీం రావు పల్లి 3, పెద్ద తండా 2, శంఖాపూర్ తాండ 3 నామినేషన్లు రాగా, వార్డు సభ్యుల స్థానాల కోసం మండలం వ్యాప్తంగా 97 నామినేషన్లు వచ్చాయని స్థానిక ఎంపీడీఓ వంగా ప్రీతీ రెడ్డి తెలిపారు.





# దొమ్మాట గ్రామంలో బడిబయట పిల్లల ఇంటింటి సర్వే

దౌల్తాబాద్ డిసెంబర్ 01(ప్రజాస్వరం)

దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామ పంచాయతీ పరిధిలో బడిబయట పిల్లలపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సీఆర్పీ) గాడి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 నుంచి 14 ఏళ్ల మధ్య వయస్సు గల ప్రతి పిల్లవాడు తప్పనిసరిగా పాఠశాలలోనే ఉండాలి. హోటళ్లలో, కిరాణా దుకాణాలలో లేదా ఇతర వాణిజ్య సంస్థల్లో బాలకార్మికులుగా పనిచేయించడం చట్టరీత్యా నేరం అని స్పష్టం చేశారు. పిల్లల విద్య హక్కు గురించి ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశమని రాజు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేషమ్ వెంకటేశం పాల్గొన్నారు.





## శ్రీరంగనాథుడికి టిటిడి పట్టువస్త్రాలు సమర్పణ

**తిరుమల, ప్రజాస్వరం :**

తమిళనాడు శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామివారికి సోమవారం టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న టిటిడి చైర్మన్‌కు శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ పి.శివరామన్, ప్రధానార్చకులు సుందరభట్టర్ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి సమర్పించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను చైర్మన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నరేష్ కుమార్, పలువురు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## దోషులను శిక్షించకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

**పెద్దపల్లి, ప్రజాస్వరం**

నల్గొండ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ చోటుచేసుకున్న అమానవీయ సంఘటన యావత్ జిల్లాలో కలకలం సృష్టించింది. సర్పంచ్ పదవికి నామినేషన్ వేసేందుకు సిద్ధమైన బీసీ వర్గానికి చెందిన అభ్యర్థి భర్తను కిడ్నాప్ చేసి, అత్యంత దారుణంగా చిత్రహింసలకు గురిచేయడంపై బీసీ సంఘం నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దారుణాన్ని ఖండిస్తూ పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్,నాయకులు గుండవేన స్వామి,ప్రగతి మత్స్య కార్మిక సేవాసమతి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్తెం శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం, ఎల్లమ్మ గూడెంకు చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన యాదగిరి భార్య నాగలక్ష్మి సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేయబోతుండగా,ఆమె భర్త యాదగిరిని కొందరు వ్యక్తులు అపహరించారని ఆవేదన వ్యక్తం చేశారు.కిడ్నాప్ చేసిన దుండగులు యాదగిరిని పలు చోట్లకు తరలించి, నామినేషన్ పత్రాన్ని ఉపసంహరించుకోవా లని బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో యాదగిరికి మూత్రం తాగించే విధంగా అత్యంత అమానుషం గా, నమ్మశక్యం కాని రీతిలో చిత్రహింసలకు గురిచేశారని, ఈ ఘటన బీసీ వర్గంపై జరుగుతున్న ఉద్దేశపూర్వక దాడిగా వారు తీవ్రంగా ఖండిరచారు. ఈ దాడి వెనుక రాజకీయ శక్తులు ఉన్నాయని స్పష్టం చేశారు.అధికార పార్టీకి చెందిన మంత్రి కోమటి రెడ్డి అనుచరగణమే ఈ అఘాయి త్యానికి పాల్పడ్డారని వారు బహిరంగంగా ఆరోపించారు. బీసీలను రాజ్యాధికారం నుంచి దూరం చేయాలనే ఏకైక దురుద్దేశంతోనే,వారి గొంతు నొక్కేందుకు అగ్రవర్ణాలు ఉద్దేశపూర్వకంగా ఈ కిడ్నాప్, చిత్రహింసలకు పాల్పడ్డాయని వారి పేర్కొన్నారు.తమకు వ్యతిరేకంగా నామినేషన్ వేయకుండా బెదిరించడానికే ఈ దారుణానికి ఒడిగట్టారని ఆరోపించారు.బీసీ వర్గంపై జరుగుతున్న ఈ తరహా దాడులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. నింది తులను తక్షణమే అరెస్ట్ చేసి,చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో బీసీ సమాజం భయపడకూడదు.రాజ్యాధికారం కోసం మనం కలిసి పోరాడాలని,యావత్ బీసీ సమాజం ఏకమై ఈ అన్యాయంపై గళం విప్పాలని వారు పిలుపునిచ్చారు.ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీసీ నేతలు హెచ్చరించారు. ఈ సమావేశంలో,టీఆర్పీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు అడ్లూరి గంగారాం,బొప్పు జాషువా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని చితకబాదిన అపరిచిత వ్యక్తి

- **మోపిదేవి జడ్పీ పాఠశాలలో ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

పాఠశాలకు సంబంధం లేనీ ఆ వ్యక్తి తొమ్మిదవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని వెదురు కర్రతో చితక బడిన ఘటన మోపిదేవి జడ్పీ పాఠశాలలో శనివారం సాయంత్రం జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.అవనిగడ్డకు చెందిన ఓ వ్యక్తిని మోపిదేవి జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యారాలు తన పనుల నిమిత్తం సొంత ఖర్చులతో పాఠశాలలో సహాయకుడిగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందనీ సమాచారం. ఆ వ్యక్తి శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఓ విద్యార్థిని వెదురు కరలతో ఒళ్లంతా చితకబాది, రక్తం వచ్చేలా గాయపరచుతం జరిగింది .పాఠశాలకు సంబంధం లేని వ్యక్తి పాఠశాల మొత్తం మీద అజమాయిషి చలాయించడంతోపాటు ఓ విద్యార్థిని చితక బాదుతున్న సహచర బాధ్యతగల ఉపాధ్యాయులు ఎవరు నిలువరించకపోవడం మరింత విచారకరమని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు .ప్రభుత్వ పాఠశాలలో సంబంధం లేని వ్యక్తులు విద్యార్థులను చి, గాయపరుస్తున్నా అందుకు బాధ్యలయిన వ్యక్తులపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఐదు వేల ప్రాంతాల్లో సామూహిక మన్ కి బాత్ వీక్షణ

- **ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్**

**విజయవాడ, ప్రజాస్వరం**

రాష్ట్ర వ్యాప్తంగా అయిదువేల ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో సామూహిక మన్ కీ బాత్ వీక్షణ కార్యక్రమాలు కొనసాగాయి.పోలింగ్ బూత్ స్థాయి,మండల స్థాయి లో క్షేత్ర స్థాయి బిజెపి శ్రేణులు మన్ కీ బాత్ వీక్షణ చేశారు డా'' బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తాప్పేశ్వరంలో వేదిక ఫంక్షన్ హాల్ లో ''మాన్ కీ భాత్'' కార్యక్రమనీలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రసంగాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారితో కలసి విక్షిస్తున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ద్వారా దేశ వ్యాప్తంగా గ్రామీణుల ప్రతిభను దేశవ్యాప్తం చేసిన విషయాన్ని వివరించారు.తాజా మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ యువతపై ప్రశంసలు కురిపించారు. నవంబర్ నెలలో జరిగిన పలు స్ఫూర్తిమంతమైన ఘటనల గురించి కూడా ప్రధాని పంచుకున్న విషయాన్ని మాధవ్ ఈ సందర్భంగా ఉటంకించారుఅంగారక గ్రహంలో ఎదురయ్యే పరిస్థితుల్లో పనిచేయగలిగే డ్రోన్స్ కోసం ఇస్రో ఈ కాంపిటీషన్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా ఒక టీమ్‌కు పలుమార్లు ఎదురుదెబ్బలు తగిలినా లెక్కచేయక పట్టుదలగా ప్రయత్నించిందని ప్రధాని మోదీ ఈ మన్ కీ బాత్ లో ప్రస్తావనకు తీసుకుని రావడం యువత లో శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం పై మక్కువ పెంచుతుంది అని మాధవ వివరించారు .



## రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ విజేతగా మెదక్ జట్టు

- **అదనపు కలెక్టర్ నగేష్ అభినందన**

**మెదక్ డిసెంబర్ 01 (ప్రజా స్వరం)**

గత నెల 3 తేదీ నుంచి 5 వ తేదీ వరకు పాఠశాల క్రీడా సమాఖ్య, తెలంగాణ ఆధ్వర్యంలో వికారాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి 14 సంవత్సరాల లోపు బాలికల ఫుట్బాల్ టోర్నమెంట్ లో మెదక్ జిల్లా జట్టు రాష్ట్ర ఛాంపియన్ గా నిలిచింది. ఈ సందర్భంగా సోమవారం అదనపు జిల్లా కలెక్టర్ యం. నగేష్ క్రీడాకారిణిలకు తన చేతుల మీదుగా ఛాంపియన్ ట్రోఫీ ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ లోని అవుట్ డోర్ స్టేడియం చుట్టూ ఉన్న బాలికల రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్ ఈ అవకాశాన్ని వాడుకొని క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. బాలికల ఫుట్బాల్ క్రీడలో మెదక్ జిల్లా బాలికలు మంచి ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్. నాగరాజుతో పాటు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులందరినీ అభినందించారు. ఇలాగే టీమ్ వర్క్ తో కష్టపడితే జిల్లాలోని అన్ని క్రీడా పోటీలలో అత్యధిక మంది బాలబాలికలు జాతీయ స్థాయిలో అవలీలగా రాణిస్తారని అన్నారు.

## తెలంగాణలో మరో కొత్త రైల్వే స్టేషన్

**హైదరాబాద్, ప్రజాస్వరం :**

మల్కాజ్‌గిరి పరిధిలోని రాధాకృష్ణ నగర్ (ఆర్కే నగర్) కాలనీ పేరును నూతన రైల్వే స్టేషన్‌కు పెట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి ఫలితంగా ఇది సాధ్యమైంది. ఈ స్టేషన్‌ను చర్లపల్లి`బొల్లారం మార్గంలో దయానంద్‌నగర్ స్టేషన్‌తో పాటు అమృత్ భారత్ పథకం కింద నిర్మిస్తున్నారు. ఈ స్టేషన్ అందుబాటులోకి వచ్చాక.. ఇక్కడ కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను ఆపడానికి ప్లాట్ ఫామ్‌ను విస్తరిస్తున్నారు. ప్రయాణికులు అదనంగా ఓఓూ రైళ్లు, ఇతర ఎక్స్‌ప్రెస్‌లు, అలాగే ఆర్టీసీ బస్సు సర్వీసుల కోసం విజ్ఞప్తి చేస్తున్నారు.మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన రైల్వే స్టేషన్‌కు తమ కాలనీ పేరును పెట్టడంపై రాధాకృష్ణ నగర్ (ఆర్కే నగర్) కాలనీ ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక కాలనీ పేరునే రైల్వే స్టేషన్‌కు ఖరారు చేయడం తమకు గర్వకారణమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రైల్వే మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకొని ముందుకు సాగడం.. అలాగే కాలనీ సభ్యుల సహకారంతోనే ఆర్కే నగర్ పేరు పెట్టడం సాధ్యమైందని వివరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ పాల్గొన్నారు.హైదరాబాద్ నగరంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి, ఇతర ప్రాంతాలకు రైలు కనెక్టివిటీని పెంచడానికి అనేక రైల్వే స్టేషన్లు కృషి చేస్తున్నాయి. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ వంటి రద్దీ స్టేషన్లతో పాటు.. ఇటీవల రూ. 450 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ కూడా అందుబాటులోకి వచ్చింది. వీటితో పాటు లింగంపల్లి, బేగంపేట, మల్కాజి




గిరి స్టేషన్ల నుంచి కూడా రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి.తాజాగా.. నగరంలో రెండు కొత్త రైల్వే స్టేషన్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ స్టేషన్లు చర్లపల్లి `మౌలాలి `బొల్లారం మార్గంలో ఆర్కేనగర్ మరియు దయానంద్‌నగర్ వద్ద నిర్మిస్తున్నారు. ఈ రెండు స్టేషన్లలో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నిర్మాణ పనులను ఇటీవల దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఆర్కేనగర్ స్టేషన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత.. ఇక్కడ కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను ఆపేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దీని కోసం 21 కోచ్‌లకు సరిపడా ప్లాట్‌ఫామ్‌ను విస్తరిస్తున్నారు. ఆర్కేనగర్ స్టేషన్‌లో అదనంగా ఆదిలాబాద్`తిరుపతి, విశాఖపట్నం`నాందేడ్, నర్సాపూర్`నాగర్‌సోల్, విశాఖపట్నం`షిర్డీ సాయినగర్, నాగావళి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్లను కూడా ఆపాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కొత్త రైల్వే స్టేషన్ల ప్రారంభం.. అదనపు రైళ్ల సౌకర్యాలు స్థానిక ప్రాంతాల ప్రయాణికులకు రవాణా సౌకర్యాన్ని, కనెక్టివిటీని గణనీయంగా పెంచే అవకాశం ఉంది.

**హుస్నాబాద్ అభివృద్ధికి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి..**

హుస్నాబాద్ నియోజకవర్గాన్ని 'ఉత్తర తెలంగాణ కోనసీమ'గా తీర్చిదిద్దుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. డిసెంబర్ 3న సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యే బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఆయన.. ఈ సందర్భంగా పలు కీలక ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. వీటిలో రింగురోడ్డు నిర్మాణం, స్టేడియం అభివృద్ధి, కబడ్డీ అకాడమీ ఏర్పాటు ప్రధానమైనవి. అలాగే ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు బస్సులు, విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ప్రాంతంగా.. ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. డిసెంబర్ 3వ తేదీన హుస్నాబాద్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో.. మంత్రి పొన్నం ప్రభాకర్ సభాస్థలిని పరిశీలించి.. అధికారులకు ఏర్పాట్లపై పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన.. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారుసీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అంతేకాకుండా.. హుస్నాబాద్ సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన పలు ముఖ్యమైన ప్రాజెక్టులను సీఎం ముందు ఉంచనున్నట్లు పేర్కొన్నారు. దీనిలో ముఖ్యంగా.. హుస్నాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు రింగురోడ్డు నిర్మాణం, పట్టణ ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా తాగునీటి సౌకర్యం మెరుగుదలపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తామని మంత్రి తెలిపారు. నియోజకవర్గ యువతను ప్రోత్సహించేందుకు స్టేడియం అభివృద్ధి , కబడ్డీ అకాడమీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయనున్నారు.పట్టణంలో ఆహ్లాదకర వాతావరణం కోసం డిగ్రీ కాలేజీ సమీపంలోని స్థలంలో పార్క్‌ను, అలాగే మార్కెట్ యార్డ్, కాటన్ మార్కెట్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రిని కోరనున్నారు. సీఎం పర్యటన సందర్భంగా కొన్ని సంక్షేమ పథకాల అమలును కూడా మంత్రి వెల్లడిరచారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు ప్రత్యేకంగా బస్సులను పంపిణీ చేయనున్నారు.ఇది మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడుతుంది. పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో వారికి సైకిళ్లను పంపిణీ చేస్తామన్నారు. హైదరాబాద్ నుంచి హుస్నాబాద్‌కు మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ఎక్స్‌ప్రెస్ బస్సుల సేవలను త్వరలో ప్రారంభిస్తామని మంత్రి ప్రకటించారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## లవర్ తో నామినేషన్

**కరీంనగర్, ప్రజాస్వరం :**

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఆసక్తికర సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా సంగారెడ్డి జిల్లాలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు.. ప్రియురాలితో సర్పంచ్ పదవికి నామినేషన్ వేయించాడు. దీంతో తమ కుమార్తె కనిపించడం లేదంటూ యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇక తమకు రక్షణ కల్పించాలని సదరు యువతి, యువకుడు కూడా పోలీసులను ఆశ్రయించడం గమనార్హం. అంతకుముందు కరీంనగర్‌లో సర్పంచ్ అవ్వాలనే కోరికతో తొందరపడి పెళ్లి చేసుకున్న ఓ వ్యక్తి ప్లాన్ రివర్స్ అయిన సంగతి తెలిసిందే.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. నామినేషన్ల పర్వం జోరుగా సాగుతోంది. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ పదవి కోసం 25,654 నామినేషన్లు, వార్డు స్థానాలకు 82,276 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల ప్రక్రియ వేళ ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లా తాళ్లపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ గౌడ్ అనే యువకుడు.. తన ప్రియురాలు శ్రీజతో సర్పంచ్ పదవికి నామినేషన్ వేయించాడు. ఈ గ్రామంలో ఎస్సీకి సర్పంచ్ స్థానం రిజర్వ్ అయింది. దీంతో పెళ్లి చేసుకోకుండానే ప్రేయసితో నామినేషన్ వేయించాడు. ఈ ఘటన సర్వత్రా చర్చనీయాంశమైంది.ప్రస్తుతం ఆ యువతి బీటెక్ ఫైనల్ ఇయర్ చదవుతున్నట్లు తెలుస్తోంది. తల్లిదండ్రులకు చెప్పకుండా సదరు యువతి.. ప్రియుడితో కలిసి నామినేషన్ వేసింది. ఈ విషయం తెలుసుకున్న ఆ యువతి తల్లిదండ్రులు.. తమ కూమార్తె కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు తమకు రక్షణ కల్పించాలంటూ యువతి, యువకుడు కూడా పోలీసులను ఆశ్రయించారు. తన ఇష్టంతోనే చంద్రశేఖర్ వద్దకు వచ్చానని యువతి చెప్పింది. తనను ఎవరూ బలవతం చేయలేదని తెలిపింది. అనంతరం తనను గెలిపించాల్సిందా గ్రామంలో ప్రచారం చేసింది.ఇలాంటి ఘటనే కరీంనగర్ జిల్లాలో జరిగింది. గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామానికి చెందిన ముచ్చె శంకర్ అనే వ్యక్తికి సర్పంచ్ కావాలనే చిరకాల కోరిక ఉంది. ఎన్నికల కోసం ఎప్పటినుంచో సన్నద్ధమవుతున్నాడు. ఇంకా పెళ్లి కాలేదు. పెళ్లి చేసుకుని తన భార్యను సర్పంచ్ కుర్చీలో కూర్చోబెట్టి చక్రం తిప్పుదామనుకున్నాడు. అయితే తాను అనుకున్న సమయం కంటే ముందే ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో హడావిడిగా నల్గొండకు చెందిన ఓ యువతిని పెళ్లి చేసుకున్నాడు. అనంతరం భార్యను ఓటర్ జాబితాలో చేర్చడానికి దరఖాస్తు చేసుకున్నాడు



# విశాఖ స్టీల్ ప్లాంట్‌లో అవినీతిపై సిబిఐ విచారణ

- సిఐటియు నేత సిహెచ్ నర్సింగరావు డిమాండ్

**విశాఖపట్టణం ప్రజాస్వరం:**



విశాఖ స్టీల్ ప్లాంట్‌లో అవినీతిపై సిబిఐ విచారణ చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. విశాఖపట్నం జగదాంబ జంక్షన్‌లో ఉన్న నందూరి ప్రసాదరావు భవనంలో సోమవారం స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం.జగ్గునాయుడు, సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్. వికుమార్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో 'కోక్ ఓవెన్' డిపార్టుమెంట్లో గత 35 సంవత్సరాలలో ఎన్నడూ వాడని నాసిరకం కోక్‌ను వాడుతున్నారన్నారు. దీనివల్ల నాణ్యతలేని స్టీల్ ఉత్పత్తి అవుతుందని, దీనిని కొనుగోలుదారులు తిరస్కరిస్తున్నారని తెలిపారు. ఈ చర్యల వల్ల విశాఖ స్టీల్ బ్రాండ్‌ను చెడిపోయే ప్రమాదముందన్నారు. నేరుగా విదేశాల నుంచి దిగుమతిచేసే కోకింగ్ కోల్ బదులు మార్కెట్లోని నాసిరకం కోక్‌ను కమిషన్ల కోసం కొంటున్నారన్నారు. గతంలో నాసిరకం ఇనుపఖనిజం వాడడంపై సిబిఐకి సిఐటియు ఫిర్యాదు చేసిందన్నారు. జగ్గయ్యపేటలోని విశాఖ స్టీల్ ఎ`లాంట్‌కు స్వంత గనుల నుంచి వచ్చే సున్నపురాయి (లైమ్ స్టోన్) సరఫరా లేకపోవడంతో రెండురోజులు అతిముఖ్యమైన స్టీల్ మెల్టింగ్ షాప్ (ఎస్ఎంఎస్)లో ఉత్పత్తి ఆగిపోయిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు మార్కెట్లో ఉన్న మంచిపేరును దెబ్బతీయడానికే సిఎండి, కేంద్ర ప్రభుత్వం కావాలని ఇటువంటి తప్పుడు పద్ధతులకు దిగజారారని విమర్శించారు. 2024 నుంచి మిల్స్ డిపార్టుమెంట్లోని క్వాలిటీ ఇన్స్పెక్షన్‌ను ఎత్తివేశారన్నారు. విశాఖ స్టీల్‌ను దెబ్బతీయాలని, నష్టాల్లోకి నెట్టాలని చేస్తున్న తప్పుడు చర్య ఇది అన్నారు. స్టీల్ ప్లాంట్‌లో ఎప్పుడూ 45 రోజులకు సరిపడ ముడి ఖనిజాలు నిలవ ఉండాలన్నారు. కనీసం మూడు రోజులకు సరిపడ ముడిసరుకు నిల్వలు నేడు ఉండడం లేదన్నారు. విశాఖ స్టీల్ ఎ`లాంట్‌కు 2025 ఏప్రిల్ రూ.74 కోట్లు, మే నెలలో రూ.52 కోట్లు లాభాలు వచ్చాయన్నారు. అప్పటి వరకు రెండు బ్లాస్ట్ ఫర్నేష్‌లే నడిచాయన్నారు. 2025 జనవరి నుంచి జూన్ వరకు లాభాలు వచ్చాయన్నారు. 2025 జూన్ నుంచి మూడవ బ్లాస్ట్ ఫర్నేష్ ఉత్పత్తి ప్రారంభించిందన్నారు. 2025 జూలైలో రూ.121 కోట్లు, ఆగష్టులో రూ.157 కోట్లు నష్టాలు తెచ్చాయని, దీనికి బాధ్యులు ఎవరనే దానిపై సిబిఐతో విచారించాలని నర్సింగరావు డిమాండ్ చేశారు. 2025 జూన్ వరకు రెండు బ్లాస్ట్ ఫర్నేష్‌లలో 100 శాతం ఉత్పత్తి (రోజుకు15 వేల టన్నులు) అయిందన్నారు. జూన్ నుంచి నాసిరకం కోక్ బయట మార్కెట్ లో కొనడం వల్ల బ్లాస్ట్ ఫర్నేష్‌లో ఉత్పత్తి 67 శాతంకు పడిపోయిందన్నారు. నాణ్యతలో పేరుగాంచి గతంలో 4 సంవత్సరాలు అత్యధికంగా విశాఖ స్టీల్ విదేశాలకు ఎగుమతులు చేసి అనేక అవార్డులు పొందిందని గుర్తు చేశారు. కానీ నేడు విశాఖ స్టీల్‌కు నాసిరకానికి రికార్డులు పొందే పరిస్థితిని తీసుకువచ్చిందన్నారు. 2024లో మొత్తం ఉత్పత్తిలో ముడిఖనిజాల ఖర్చు 63 శాతం ఉండగా, 2025లో ముడిఖనిజాల ఖర్చు 75 శాతంకు అమాంతంగా పెరిగిందన్నారు. ప్రపంచంలో ఏ స్టీల్‌లోనూ ముడిఖనిజం ఖర్చు ఈ స్థాయిలో లేదన్నారు. మన దేశంలో కూడా సెయిల్లో ముడిఖనిజం ఖర్చు సుమారు 50 శాతంగా ఉందన్నారు. ముడిసరుకు ఖర్చు పెంచి కావాలని విశాఖ స్టీల్ ఎ`లాంట్ ను నష్టాల్లోకి నెట్టడానికి కారకులెవరని ప్రశ్నించారు.ముడిసరుకు ముఖ్యంగా కోక్ దిగుమతి చేయకుండా మార్కెట్ లో కొనుగోలు చేయడంలో కమిషన్ ఎవరికి ఎంత ముట్టిందో సిబిఐ విచారణ చేయాలని మరోసారి నర్సింగరావు డిమాండ్ చేశారు.గత ఒక్క సంవత్సరంలో 10 వేల మంది స్టీల్ కార్మికులను తొలగించి,పనిభారం పెంచి, నాణ్యతలేకుండా సిఎండి విశాఖ స్టీల్ ప్లాంట్ ను నడుపుతున్నారని విమర్శించారు. కార్మికులకు ఉత్పత్తి ప్రకారం జీతాలు చెల్లిస్తామని సర్క్యులర్ జారీచేసారన్నారు.నేడు రోజుకు 16 వేల టన్నుల హాట్మెటల్ మూడు బ్లాస్ట్ ఫర్నేష్ లలో ఉత్పత్తి అవుతుందన్నారు.19 వేల టన్నులకు పైగా హాట్మెటల్ ఉత్పత్తి అయితేనే పూర్తిజీతాలు చెల్లిస్తామని లింక్ పెట్టడం,ఇప్పుడిచ్చే జీతాలను కూడా దిగకోయడానికేనని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విశాఖ స్టీల్ ప్లాంట్లోని మొత్తం పనులను 42 ముక్కలుగా చేసి బయట కాంట్రాక్టులకు ఇవ్వడానికి విశాఖ స్టీల్ యాజమాన్యం 2025 సెప్టెంబర్ లో ఇ.ఓ.ఇ లు ప్రకటించడం అందరికీ తెలుసు అన్నారు.బయట కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి సిద్ధం చేసిన టెండర్లలో వ్యయాన్ని విపరీతంగా పెంచారన్నారు.సింటర్ ఎ`లాంట్లో 2 మిషన్లు నడపడానికి గతంలో వ్యయం రూ.19 కోట్లును రూ.45 కోట్లకు పెంచారన్నారు. బ్లాస్ట్ ఫర్నేష్‌లో మెయింటెనెన్స్ పనులకు గతంలో రూ.15 కోట్లు ఉంటే అదే పనులను నిర్వహించడానికి రూ.85 కోట్లకు సిద్ధం చేశారన్నారు.స్టీల్ ఉత్పత్తి వ్యయం పెంచి మార్కెట్ లో కొనగోళ్లు పడిపోవడానికి చేస్తున్న కుట్ర ఇది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్టీల్ ఎ`లాంట్ నష్టాలకు కారకులెవరో వెంటనే సమీక్షించాలని కోరారు. యాజమాన్యం అవినీతిని ప్రశ్నిస్తున్నందుకు కార్మికులను ద్రోహులుగా చిత్రీకరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటీవల బిఎఫ్ 3 లో కన్వేయర్ బెల్ట్ ను కార్మికులు కట్ చేసారని సిఎండి చేసిన తప్పుడు ఆరోపణలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. సెకండ్ కు 2 మీటర్ల స్పీడ్ లో నడిచే కన్వేయర్ బెల్ట్ ను కట్ చేయడం అసాధ్యం అన్నారు.మెంటెనెన్స్ లోపం వల్ల సాఫ్ట్ విరిగి కన్వేయర్ బెల్ట్ కట్ అవడాన్ని కార్మికులపై నెపం మోపడం దుర్మార్గం అన్నారు. విశాఖ స్టీల్ ఎ`లాంట్ ను తెల్లఏనుగు (వైట్ ఎలిఫెంట్) అని, కార్మికులను పనిచేయకుండా జీతాలు తీసుకుంటున్న గోడ్డు ఎంఎ`లాయీస్ అని తప్పుడు ఆరోపణలు చేసి,నష్టాలను కార్మికులపై నెడుతున్నారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కార్పొరేట్లకు కట్టబెట్టాలనే నిర్ణయంలో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ స్టీల్ ఎ`లాంట్ ను నష్టాల్లోకి కావాలని నెడుతున్నాయని విమర్శించారు.రాష్ట్ర ప్రజలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి మార్చేందుకు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు,ప్రజలు వత్తిడి పెంచాలని కోరారు.

# మల్టీ`లెవల్ స్మార్ట్ పార్కింగ్ ప్రత్యేకతలు

**హైదరాబాద్, ప్రజాస్వరం**



హైదరాబాద్ నగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్ పడనుంది. కేబీఆర్ పార్క్ వద్ద అత్యాధునిక ఆటోమేటెడ్ స్మార్ట్ మల్టీ`లెవల్ కార్ పార్కింగ్ అందుబాటులోకి వచ్చింది. దీనితో పాటు నగరంలోని రద్దీ ప్రాంతాల్లో మరిన్ని స్మార్ట్ పార్కింగ్ వ్యవస్థలు రానున్నాయి. ఈ కొత్త విధానం ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, పాదచారులకు కూడా ఎంతో మేలు చేస్తుందని మేయర్ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రాజెక్టులతో నగరాన్ని తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ సిద్ధమైంది.హైదరాబాద్ నగర వాహనదారులకు గుడ్‌న్యూస్. ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ సమస్యతో ఇబ్బంది పడుతున్న వారికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శుభవార్త అందించింది. త్వరలోనే ట్రాఫిక్ కష్టాలు తీరిపోనున్నాయి. నగరంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఒకటైన కేబీఆర్ పార్క్ వద్ద జీహెచ్ఎంసీ అత్యాధునిక ఆటోమేటెడ్ స్మార్ట్ మల్టీ`లెవల్ కార్ పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసింది. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శనివారం ఈ పార్కింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన ఆమె.. ఇలాంటి ఆటోమేటెడ్ స్మార్ట్ రోటరీ కార్ పార్కింగ్ వ్యవస్థలను నగరంలోని ప్రధాన పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇతర అధిక ట్రాఫిక్ జోన్‌లలో పీపీపీ (ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్‌షిప్) నమూనా కింద త్వరలో అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు.ఈ కొత్త కాంపాక్ట్, వర్టికల్ పార్కింగ్ వ్యవస్థ ద్వారా ట్రాఫిక్ కష్టాలు తీరిపోతాయన్నారు. ఈ వ్యవస్థలు కనీస స్థలంలో గరిష్టంగా వాహనాలను నిలిపే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయన్నారు. ఇది వాహన యజమానులతో పాటు పాదచారులకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. ఈ వ్యవస్థలు రద్దీగా ఉండే ప్రాంతాలలో పార్కింగ్ సవాళ్లను తగ్గించి.. ట్రాఫిక్ రద్దీని కూడా సులభతరం చేయడంలో సహాయపడతాయని మేయర్ విజయలక్ష్మి వెల్లడిరచారు. కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న కమర్షియల్ జోన్లలో అక్రమ పార్కింగ్ సమస్యను ఇది గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు.

**మల్టీ`లెవల్ స్మార్ట్ పార్కింగ్ ప్రత్యేకతలు..**

కేబీఆర్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన ఈ మల్టీ`లెవల్ స్మార్ట్ పార్కింగ్ కాంప్లెక్స్‌లో 72 కార్లు, ద్విచక్ర వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశారు.

ఖీఈఎఆ (రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్) టెక్నాలజీతో కూడిన ఎంట్రీ, ఎగ్జిట్ వ్యవస్థ ఉంటుంది.

లోడ్`బ్యాలెన్స్ సెన్సార్లు, ఆటోమేటిక్ లాకింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేశారు.

నిరంతర సీసీటీవీ పర్యవేక్షణ, ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థలు ఉన్నాయి.

ఈ పార్కింగ్ సదుపాయం ఉదయం 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు అందుబాటులో ఉంటుంది.జీహెచ్ఎంసీ అధికారులు మాట్లాడుతూ.. ఈ కాంప్లెక్స్ ద్వారా చట్టవిరుద్ధంగా రోడ్డు పక్కన వాహనాల పార్కింగ్‌ను తగ్గించి, పాదచారుల వినియోగం కోసం ఫుట్‌పాత్‌లను తిరిగి వినియోగంలోకి తీసుకురావొచ్చునని తెలిపారు. కేబీఆర్ పార్క్, దానిని ఆనుకుని ఉన్న వాణిజ్య ప్రాంతాల చుట్టూ ట్రాఫిక్ కదలిక మరింత సులభతరం అవుతుందని అధికారులు ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ తరహా ప్రాజెక్టుల ద్వారా హైదరాబాద్ నగరంలో పార్కింగ్ స్థల వినియోగాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించాలని జీహెచ్ఎంసీ లక్ష్యంగా పెట్టుకుంది.

# లక్ష్యాలను అనుకున్నట్లుగా తీసుకెళ్లే సామర్థ్యం ముఖ్యం

**హైదరాబాద్, ప్రజాస్వరం :**



తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు పూర్తిచేసుకోబోతోంది. ఈ క్రమంలో 'తెలంగాణ రైజింగ్`2047 విజన్ డాక్యుమెంట్' రూపొందిస్తోంది. భవిష్యత్‌లో చేయబోయే కార్యక్రమాలు. అభివృద్ధిపై ఇందులో ప్రస్ఫుటంగా ప్రస్తావించనున్నారు. ఏరకంగా ముందుకు వెళుతున్నదీ వివరించనున్నారు. అయితే ఇది అంత ఆషామాషీ విషయం కాదు. ఇప్పటికే నిధుల కొరత, అప్పుల ఊబిలాంటి సమస్యలు ఉన్నాయి. వీటిని అధిగమించాలి. ఇందుకు ఆర్థిక కట్టుబాట్లు కూడా అవసరం. ఇవన్నీ లేకుండా ఇంత పెద్ద లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడం అంత సులువు కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా, భవిష్యత్ పాలసీ డాక్యుమెంట్‌ను రాష్ట్ర ప్రజలకు అంకితం చేయాలని నిర్ణయించింది. తెలంగాణ భవిష్యత్తు కోసం రూపొందిస్తున్న 'తెలంగాణ రైజింగ్`2047 విజన్ డాక్యుమెంట్'పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ డాక్యుమెంట్‌కు 'రైజింగ్ 2047'గా నామకరణం చేశారు. గతాన్ని అనుభవంగా తీసుకుని, ఆ అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుంటూనే భవిష్యత్‌కు అడుగులు వేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు ప్రకటించారు. పాలసీలలో పెరాల్సిస్ వస్తే రాష్ట్ర భవిష్యత్ తీవ్రంగా నష్టపోతుందని హెచ్చరించారు. ఈ పాలసీ డాక్యుమెంట్ తయారీలో భాగంగా, తాము ఐఎస్‌బీ, నీతి ఆయోగ్ వంటి ప్రముఖ సంస్థల సలహాలు కూడా తీసుకున్నట్లు వెల్లడిరచారు. విజన్‌లో భాగంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగానే తెలంగాణను మూడు ప్రధాన ఆర్థిక విభాగాలుగా వర్గీకరించారు. తెలంగాణ ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్రంలోని ప్రాంతాలను మూడు విభాగాలుగా విభజించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం అంతా కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా పరిగణించబోతున్నారు. గతంలో ఔటర్ లోపలి ప్రాంతంలో ఉన్న నాలుగు విభాగాల గందరగోళం తొలగిపోతుందని, కాలుష్య రహిత నగరంగా ఉండాలంటే ఈ ప్రాంతాన్ని 'క్యూర్' చేయాల్సిందేనని వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు బయటి నుండి ఆర్‌ఆర్‌ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని పెరి`అర్బన్ రీజియన్ ఎకానమీగా గుర్తించారు. 360 కి.మీ. పొడవైన ఆర్‌ఆర్‌ఆర్‌కు కేంద్రం అంగీకారం తెలిపిందని, ఇది నగరానికి రెండో అర్బన్ రీజియన్‌గా మారుతుందని భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేలతో పాటు, బుల్లెట్ ట్రైన్ వేయడానికి కేంద్రం నుండి అనుమతి తెచ్చామని, హైదరాబాద్`బెంగుళూరు మధ్య కనెక్టివిటీని పెంచి అభివృద్ధిని సిద్ధం చేస్తున్నామని సిఎం రేవంత్ ప్రకటించారు. ఆర్‌ఆర్‌ఆర్ బయటి నుండి తెలంగాణ సరిహద్దు వరకు ఉన్న ప్రాంతాన్ని రూరల్ అగ్రికల్చరల్ రీజియన్ ఎకానమీగా గుర్తించారు. ఆదాయం పెంచాలి? పేదలకు పంచాలి అనేది తమ ప్రభుత్వ విధానమని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. ఫుడ్ సమస్య లేకపోయినా, పోషకాహార సమస్య ఉందని, దాన్ని ఎలా పరిష్కారం చేయాలనే దానిపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ గ్రామాలకు చేరినప్పటికీ, ఇప్పుడు నాణ్యమైన విద్య, సాంకేతిక విద్య అందించడం పై దృష్టి పెట్టామని, విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. తెలంగాణను 'నాలెడ్జ్ హబ్'గా మారిస్తే, పెట్టుబడులు, కంపెనీలు క్యూ కడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఎయిర్‌పోర్టుల విస్తరణలో భాగంగా వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం, రామగుండంలో కొత్త ఎయిర్‌పోర్టులు తెస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడిరచారు. ఇవన్నీ సకారాం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నదే తెలంగాణ రైజింగ్ లక్ష్యంగా చెబుతున్నారు. అయితే ఇది ఎంతవరకు సాకారం అవుతుందన్నది ప్రభుత్వ చిత్తశుద్ధిని పట్టి ఉంటుంది.

# పవన్ కు దొరకని సపోర్ట్

**హైదరాబాద్, ప్రజాస్వరం :**



రాజకీయాలు అన్నాక విమర్శలు ఉంటాయి. ప్రతి విమర్శలు సైతం ఉంటాయి. అయితే ఆ విమర్శలు హుందాగా ఉండాలే కానీ? వ్యక్తిత్వ హననానికి దిగేలా ఉండకూడదు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పైఇప్పుడు తెలంగాణ నేతలు అలానే మాట్లాడుతున్నారు. బిఆర్ఎస్ కు చెందిన జగదీశ్వర్ రెడ్డి అయితే శృతిమించి విమర్శలు చేశారు. పవన్ కళ్యాణ్ కు బుర్ర లేదంటూ మాట్లాడారు. కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందని పవన్ వ్యాఖ్యానించడం తప్పు అయ్యింది వారి దృష్టిలో. మొన్న మధ్యన పవన్ రాజోలు పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉప్పునీటితో కొబ్బరి పంట నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ పవన్ దృష్టికి రైతులకు తీసుకెళ్లారు. తెలుగు రాష్ట్రాల్లో కోనసీమ అందమైన ప్రాంతమని.. అటువంటిది తెలంగాణలో లేకపోవడం అక్కడి ప్రజలు బాధపడుతుంటారని.. వారి దిష్టి తగిలిందేమోనని పవన్ వ్యాఖ్యానించారు. కేవలం సానుకూల దృక్పథంతో చేసిన ఈ వ్యాఖ్య పై తెలంగాణ నేతలు విమర్శల పర్వానికి దిగుతున్నారు.అయితే ఇప్పుడు తెలంగాణనుంచి పవన్ కళ్యాణ్ పై ఒత్తిడి పెరుగుతోంది అక్కడి నేతల నుంచి. తెలంగాణ విషయంలో తప్పుడు వ్యాఖ్యలు చేసినందుకు పవన్ క్షమాపణలు చెప్పాలన్నది వారి డిమాండ్. అలా అయితే కెసిఆర్ వందలసార్లు క్షమాపణ చెప్పాలి ఏపీ ప్రజలకు. ఆయన ఏపీ నేతలను దూషించారు.. ఏపీ ప్రజలను చాలా చులకన చేసి మాట్లాడారు. కేటీఆర్ కూడా తక్కువ తినలేదు. చాలాసార్లు ఆయన ఏపీతోపాటు ఏపీ ప్రజలపై కూడా విమర్శలు చేశారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో హైదరాబాద్లో ఆందోళనలు అవసరం లేదని కూడా తేల్చి చెప్పారు. మరి హరీష్ రావు గురించి చెప్పనవసరం లేదు. ఆంధ్ర నేతలతో పాటు ప్రజలను తిడితేనే సెంటిమెంట్ పండుతుందని భావించిన ఆ ముగ్గురు నేతలతో పాటు ఆ పార్టీ నేతలు ఏపీని ఎంతలా తూలనాడారో తెలియనిది కాదు. ఈ లెక్కన వారు ఎన్నిసార్లు క్షమాపణ చెప్పాలి?తెలంగాణతో పోల్చుకుంటే ఏపీలో ఆ పరిస్థితి లేదు. ప్రత్యేక రాష్ట్ర సెంటిమెంట్ రగిలిస్తేనే తమకు మనుగడ అని అక్కడ రాజకీయ పార్టీల నేతలు గుర్తించారు. కానీ ఏపీ రాష్ట్రానికి చెందిన ఒక డిప్యూటీ సీఎం పైనే తెలంగాణ నేతలు విమర్శలు చేస్తుంటే.. ఏపీ నుంచి ఒక్కరంటే ఒక్క నే త కూడా ఖండిరచడం లేదు. పవన్ కళ్యాణ్ పై బిఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా విమర్శలు చేస్తున్నారు. ఆ రెండు పార్టీలు అక్కడ రాజకీయ ప్రత్యర్థులు. అయినా సరే పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసేందుకు పోటీ పడుతున్నాయి. కానీ ఏపీ నుంచి మాత్రం ఆ విమర్శలకు కౌంటర్ లేకుండా పోతోంది. ఇది అత్యంత బాధాకరం కూడా.



# సర్పంచ్ పదవికి వేలంపాట

- రూ.73 లక్షలకు ఏకగ్రీవం

**నల్గొండ, ప్రజాస్వరం:**

నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా 11 మంది నామినేషన్ వేసారు. ఆ తర్వాత గ్రామంలోని కనకదుర్గ ఆలయ నిర్మాణం, గ్రామాభివృద్ధి కోసం ఏకగ్రీవం చేయాలని నిర్ణయించి సర్పంచ్ పదవిని వేలంపాట వేసారు. మహమ్మద్ సమీనా ఖాసీం అనే అభ్యర్థి రూ.73 లక్షలకు వేలంపాటలో దక్కించుకుంది. దీనికి అంగీకరిస్తూ నామినేషన్ విత్ డ్రా చేసుకుంటామని మిగతా అభ్యర్థులు ఒప్పంద పత్రంపై సంతకం చేసారు. దీంతో బంగారిగడ్డ గ్రామ పంచాయతీ ఏకగ్రీవం అయింది. అధికారిక ప్రకటన వెలువడాల్సి వుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999